టెక్నికల్ రంగాల వైపు దృష్టి సారించాలి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, జూలై 3 : విద్యార్థి, యువత టెక్నికల్ రంగాల వైపు దృష్టి పెట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి రావు అన్నారు. బుధవారం రత్నగిరి ఫౌండేషన్ యూఏవీ సహకారంతో హైదరాబాద్‌లో 13 రోజుల పాటు డ్రోన్, డ్రోన్ డేటా ప్రాసెసింగ్, డీజీఐఎస్ మ్యాపింగ్, డీజీపీఎస్‌ల కోర్సుల్లో శిక్షణ పొందిన 20 మంది నిరుద్యోగ యువ మహిళలకు ఆ సంస్థ కన్వీనర్ కే.ధర్మతేజ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి డ్రోన్ లైసెన్స్ సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేశారు. శిక్షణ పొందిన వారికి ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్రోన్ శిక్షణ బృందం ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

పల్లె దవాఖానలో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్, జూలై 3 : ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయంగా పల్లె దవాఖాన ద్వారా ప్రతి ఒక్కరికీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకోస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని సిద్ధాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని చందాపూర్, ఐనోల్, బొమ్మనపల్లిలో నేషనల్ రూరల్ హెల్త్ స్కీమ్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కటి రూ .20లక్ష ల నిధులతో నిర్మించిన పల్లె దవాఖానలను డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్‌తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం చందాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె దవాఖానలో డాక్టర్, స్టాఫ్‌నర్స్, ఆరోగ్య సిబ్బందితో 24 గంటలు నడుస్తుందని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం ఒక్కరోజే నియోజకవర్గంలో ఆరు పల్లె దవాఖానలను ప్రారంచామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో తారాసింగ్, మాజీ జెడ్పీటీసీ ముడావత్ మంత్రియానాయక్, డాక్టర్ భూపాల్ నాయక్, వైస్ ఎంపీపీ శాంతాబాయి, వైస్ ఎంపీపీ అరుంధతి, మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, హన్మంతునాయక్, మాజీ ఎంపీపీ రామనాథం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీఎంరెడ్డి, నాయకులు నర్సయ్య, శేఖర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతోనే పేదరికం నిర్మూలన

అచ్చంపేట, జూలై 3 : విద్యార్థులు కష్టపడి బాగా చదువుకుంటే పేదరికం నిర్మూలన జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో కిష్టతండా మాజీసర్పంచ్ ధర్మానాయక్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ చేయగా హెచ్‌ఎం మోతీరాం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బుధవారం వాటిని ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాయిబాబా, నర్సింహ, ఉపాధ్యాయులు జ్యోతిలాల్, బిక్కునాయక్, గోపాల్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవచేస్తే గుర్తింపు

లింగాల, జూలై 3 : పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదని సేవచేసే నాయకులను ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ, జెడ్పీటీసీ నేజమ్మ, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నారాయణగౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రాథోడ్ ఉన్నారు.

పీహెచ్‌సీ భవనం ప్రారంభం

స్థానిక సీహెచ్‌సీ దవాఖాన ఆవరణలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ సిబ్బంది భవనాన్ని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, వైద్యాధికారి శివశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, జూలై 3 : ప్రజాప్రతినిధిగా ప్రజలకు మంచి సేవచేస్తే ప్రజలు గుండెల్లో మనకు మంచి స్థానం ఇస్తారని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పూలమాల, శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని కొండనాగులలో ప్రజావైద్యశాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ, వైద్యాధికారి తారాసింగ్, ఎంపీడీవో భాస్కర్, తాసీల్దార్ శైలేంద్రకుమార్, విండోచైర్మన్ నర్సయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీపతి రావు, సుధాకర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రమోహన్, నర్సింగ్‌రావు, మశన్న, అశోక్, ఎంపీటీసీలు, అధికారులు ఉన్నారు.

బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

నాగర్‌కర్నూల్, జూలై 3 : బాలికలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ రామేశ్వర్ హెచ్చరించారు. షీటీం ఆధ్వర్యంలో బుధవారం తెలకపల్లి మండలం గౌరారంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోక్సో చట్టాలు, సెల్‌ఫోన్ ద్వారా ఆన్‌లైన్ జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతివిద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో ఉన్న షీటీం మీ రక్షణ కోసం పనిచేస్తుందని, ఎలాంటి వేధింపులు ఉన్నా బాలికలు, మహిళలు షీటీం ఫోన్ నెంబర్ 8712657676 లేదా 100 నెంబర్లను ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్, షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి, సభ్యులు వెంకటయ్య, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలత, పద్మావతి, స్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం శివప్రసాద్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is here by informed to General public My Client **Rathlavath Kavitha W/o. Devender,** aged: 31 years, Occu; Govt Employee, R/o. H.No. 6-25/2, Gyanghat Thanda village, Veldanda Mandal, Nagarkurnool Dist, Telangana State (presently living at Kalwakurthy Town) is the owner & Possessor of the Semi Finished House having 1089 Sq.Fts RCC Roof an admeasuring 121 Sq. yards on Plot No. 17 in Sy.No. 55/Ruu1, 55/A1. 55/Ru3, 55/Vuu, 55/Ru6, 55/Ru/7, 55/Ru/9, 55/Ru10, Situated at Kalwakurthy Town/Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, and She lost/mis-placed above her Semi Finished House Original GPA Document No. 9733/2012 & Original Link Documents vide No. 571/2013, 1304/2022 on 20-06-2024 at Kalwakurthy Town while attending her bank work as such if anybody have seen or found the above mentioned documents the same may informed to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH Advocate / Notary
Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist. TS
Cell Nos. 9394825107, 9110311077

ప్రతి ఇంటికీ తాగునీటిని అందిస్తాం

కొల్లాపూర్, జూలై 3: కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగు నీటిని అందిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్య నాగరాజు అన్నారు. బుధవారం కొల్లాపూర్ మున్సిపల్‌లోని 6వ వార్డులో ఆమె పర్యటించారు. ప్రతి ఇంటికి నల్లా నీరు అందుతుందా లేదా అనే విషయంపై ఆరా తీసి సమగ్ర నివేదిక అందించాలని ఆమె వార్డు అధికారులను ఆదేశించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325755

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఐదేండ్ల పాలన సంతృప్తినిచ్చింది..

- ఎంపీపీ సామ మనోహర

కల్వకుర్తి రూరల్ : ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన అధికారులు

కల్వకుర్తి రూరల్, జూలై 3 : ప్రజాసేవ చేసే ప్రజాప్రతినిధులకే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని ధ్యాప గోపాల్‌రెడ్డి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా కొనసాగింది. ఎంపీటీసీల పదవి కాలం ముగియనుండడంతో సభ అనంతరం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్ మాట్లాడుతూ అధికారుల సహకారంతో కల్వకుర్తి మండలాన్ని జిల్లాలో ఉత్తమ మండలంగా తీర్చగలిగామన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అధికారుల సహకారంతో లబ్ధిదారులకు అందేవిధంగా చేయగలిగామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం అధికారుల సమన్వయంతో ఐదు సంవత్సరాల కాలంలో మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిచేలా తమ వంతు కృషి చేశామన్నారు. అనంతరం వారిని పలువురు పూలమాల, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీడీవో వెంకట్రాములు, తాసీల్దార్ ఇబ్రహీం,ఎంఈవో బాసునాయక్, ఏవో శ్రీలత, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు వీడ్కోలు

తిమ్మాజిపేట, జూలై 3 : పదవీకాలం పూర్తయిన తిమ్మాజిపేట ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డితోపాటు జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీలకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని అధికారులు, సిబ్బంది పూలమాల, శాలువాతో సన్మానించారు. అంతకుముందు పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ ఎంపీపీగా ఐదేండ్లు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు, ప్రజల మధ్య సమన్వయంగా మెలుగుతూ అందరిచే ప్రశంసలు పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీవో బ్రహ్మచారి, ఏవో కమల్, ఎంఈవో శ్రీనివాసులు, మాజీ సర్పంచులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జూలై 3 : ప్రజాప్రతినిధులు ఐదులుగా చేసిన అభివృద్ధి పనులే చిరస్థాయిగా గుర్తు ఉండిపోతాయని ఎంపీపీ ఉమామహేశ్వరీ, జెడ్పీటీసీ చిట్టెమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవి కాలం పూర్తికావడంతో ఎంపీపీ, జెడ్పీటీసీలతోపాటు ఎంపీటీసీలకు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంతంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానించారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీలతోపాటు జిల్లా కోఆప్షన్ సభ్యుడు మతిన్, మండల కోఆప్షన్ సభ్యులు అబ్దుల్లా ఉసేన్, ఎంపీటీసీల కార్యాలయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సుమలత, వెంకటేశ్వర్లు, ఎంపీవో భరత్, సింగిల్ విండో చైర్మన్ విజయరామారావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు రాజేశ్, సురేంద్రగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఫీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మర్రి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్, జూలై 3: మండలంలోని వనపట్లలో ఇటీవల మట్టిమిద్దె కూలిపడి తల్లితో సహా ముగ్గురు పిల్లలు దుర్మరణం చెందగా ఆ కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. అనంతరం మృతుల కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం అందజేసి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా బిజినేపల్లి మండలం పాలెంలో గోవిందు శేఖర్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని మర్రి పరామర్శించారు.

మాదక ద్రవ్యాలపై పటిష్ట నిఘా

- మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం
- కలెక్టర్ బడావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 3 : మాదకద్రవ్యాలపై పటిష్ట నిఘా ఉంచి మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎస్పీ రఘునాథ్‌తో కలిసి మాదక ద్రవ్య నిరోధక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికీ మత్తు పదార్థాలు, గంజాయి వల్లకలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అధికారులు మారుమూల గ్రామాలను సైతం తనిఖీ చేసి పంటల వివరాలను నమోదు చేయాలన్నారు. జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్నిశాఖల సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, అమ్మకాలపై నిఘా పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి ఉత్పత్తి, రవాణా వినియోగంపై కమిటీ సమావేశ అధికారులు పటిష్ట నిఘా పెట్టి నాగర్‌కర్నూల్ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై, వాటి వల్లకలిగే అనర్థాలపై అవగాహనను కల్పించాలన్నారు. ఎన్‌జీవోలు, స్వచ్ఛంద సంస్థలను మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములను చేయాలన్నారు. అత్యధికంగా గంజాయి వినియోగిస్తున్న వారికి అడిక్షన్ సెంటర్లకు సిఫారసు చేసి వైద్యం అందించాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి దినసరి చర్యను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఎస్పీ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోందన్నారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రధాన ప్రాంతాలు, చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు నిఘా ఏర్పాటు చేశామన్నారు. సమాజంలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీస్ అధికారులకు చెప్పాలని కోరారు. సమావేశంలో జిల్లా అటవీశాఖాధికారి రోహిత్‌గోపిడి, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

అచ్చంపేటరూరల్, జూలై 3: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను పకడ్బందీగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుకుంటుందని కేంద్ర విద్యావిధానాలకు వ్యతిరేకంగా ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వర్దం సైదులు తెలిపారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, ఎన్‌ఎస్‌యూఐ సంయుక్తంగా బంద్ కు పిలుపునిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ పరీక్ష ను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నేతలు లడ్డూయాదవ్, మహేశ్, లక్పతి, రవినాయక్, నరేశ్, రుతిక్ పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు వేయాలి

బిజినేపల్లి, జూలై 3 : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, ఇందులో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా టీకా అధికారి రవికుమార్‌నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని మంగనూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహించిన సార్వత్రిక టీకా పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పుట్టిన బిడ్డ నుంచి 16ఏండ్ల పిల్లలకు అందిస్తున్న ప్రత్యేక ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలను ప్రతి బుధ, శనివారాల్లో వేయనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరి టీకాలు ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సింహ, కేశవులు, యాదగిరి, జ్యోతి, పద్మ, సుగుణ ఉన్నారు.

జొన్న పంట పరిశీలన

అమ్రాబాద్, జూలై 3 : మండలంలోని మన్ననూర్‌లో జొన్న పంటను ఏఈవో సీతారాం బుధవారం పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో జొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తుందని వీటి నివారణకు స్పైనోసాడ్ 0.3 గ్రాములు లీటర్ నీటిలో లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.3గ్రాములు లీటర్ నీటిలో కలిపి ఉదయం లేదా సాయంత్రం పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు జయేందర్, సౌమ్య, బుజ్జి ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ముగిసిన శిక్షణ

అమ్రాబాద్ : మాట్లాడుతున్న సీడీపీవో దమయంతి

కోడేరు జూలై 3 : పూర్వ ప్రాథమిక విద్యపై కోడేరు లోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. అంగన్‌వాడీలో ప్రీస్కూల్ ద్వారా చిన్నారి బాలబాలికలకు విద్య బుద్ధులు నేర్పించాలనే సదుద్దేశ్యంతో ఈశిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారని కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో వెంకటరమణ పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రియదర్శిని కరదీపిక ద్వారా పూర్వ బాల్యదశ పిల్లలసమగ్ర అభివృద్ధి అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో అనంతలక్ష్మి, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, శివ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జూలై 3 : మండలంలోని కుమ్మరోనిపల్లి రైతువేదికలో ప్రీ స్కూల్ కరికులం, జాతీయ విద్యా విధానం, పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీ టీచర్లకు సీడీపీవో దమయంతి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. మూడు నుంచి ఆరేండ్ల వయసు పిల్లలకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధాన ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యను అందించాలని శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్ సువర్ణ, ట్రైనర్స్ సునీత, ప్రదీప్, స్వర్ణలత అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

అచ్చంపేటటౌన్, జూలై 3 పట్టణంలోని సాయినగర్‌లోని అంగన్‌వాడీ 16వ సెంటర్‌లో చిన్నారులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్ట్ సబావట్ నరేశ్ మాట్లాడుతూ రెండు నెలలకు ఒకసారి విద్యాసంస్థలు, కళాశాలలో ఈ వైద్య పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. చిన్నారులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మేజర్‌గా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కార్పొరేట్ దవాఖాన అపోలోకి పంపిస్తామని తెలిపారు. ఇటీవల అచ్చంపేట మండలం నుంచి 12 మందికి చిన్నారులకు గుండెకు సంబంధించిన ఆపరేషన్‌కు హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

నేడు గెస్ట్ ఫ్యాకల్టీ నియామానికి ఇంటర్వ్యూలు

కొల్లాపూర్, జూలై 3 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొల్లాపూర్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామానికి ఇది వరకు అప్లై చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డెమో, ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరై అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అభ్యర్థులు లేని పక్షంలో పీజీ అభ్యర్థుల అనుభవం ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతాప్‌గౌడ్

పెద్దకొత్తపల్లి, జూలై 3: రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద నిర్వహించిన ప్రాథమిక సహకార సంఘం మహజన సమావేశంలో 'రైతు భరోసా' కార్యక్రమంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టిందని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ రాజు, ఎంపీటీసీ రవికుమార్, సత్యం, అధికారులు ఎండీ సిరాజ్, వ్యవసాయాధికారులు తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



తోటపల్లిలో బ్లీచింగ్ చల్లిస్తున్న కార్యదర్శి

కల్వకుర్తి రూరల్, జూలై 3 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తోటపల్లి పంచాయతీ కార్యదర్శి లింగం కోరారు. బుధవారం కల్వకుర్తి మండలం తోటపల్లిలో మురుగుకాల్వల వెంట రోడ్ల పైన ఉన్న గుంతల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

తొలగిస్తున్న మెట్ల నిర్మాణాలు

అచ్చంపేట, జూలై 3: పట్టణంలోని 9, 10వార్డుల్లో రోడ్డును ఆక్రమించి చేపట్టిన మెట్ల నిర్మాణాలు తొలగించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, టీపీవో మనోజ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మాణాలు తొలగింపు చేపట్టారు. మధురానగర్, జేకేఆర్ వైన్స్ వెనుకభాగంలో రోడ్లను ఆక్రమించి మెట్ల నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ రోడ్లు, మురుగుకాల్వలపై నిర్మాణాలు చేపడితే నిబంధనల మేరకు తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. జేకేఆర్ వైన్స్ వెనుకభాగంలో నిర్మాణంలో ఉన్న బేస్‌మెంట్‌ను తొలగించారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, జూలై 3 : నాగర్‌కర్నూల్ జిల్లాలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024 కోసం పదేండ్ల సర్వీస్‌పూర్తి చేసుకొన్న అర్హులైన ఉపాధ్యాయులు ఈనెల 15వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు బుధవారం ప్రకటనలో తెలిపారు. రెండు కాపీలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ధ్రువీకరణతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రభుత్వ యాజమాన్యాల పరిధి, ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతోపాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కేంద్రీయ, జవహర్ నవోదయ, సైనిక్ స్కూల్, ఆటమిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకలవ్య, మోడల్, ఆశ్రమ, సెంట్రల్ బోర్డు సెంకడరీ ఎడ్యుకేషన్‌చే అఫిలియేషన్ పొందిన సంస్థలు, ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ విధి విధానాలు నేషనల్ అవార్డ్సు టీచర్స్ వెబ్‌సైట్‌లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈనెల 15వ తేదీలోగా nationalawardstoteachers. education.gov.in ఆన్‌లైన్‌లో వ్యక్తిగతంగా అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

అమ్రాబాద్, జూలై 3 : మండలంలోని మన్ననూర్ పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీవో రేణయ్య, స్థానిక వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

బిజినేపల్లి, జూలై 3 : మండల కేంద్రంలోని మాస్టర్‌మైండ్ పాఠశాలను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీఎస్‌ఎఫ్, బీఎస్పీ నాయకులు స్థానిక ఇన్‌చార్జి ఎంఈవో భాస్కర్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ప్రభుత్వ బంధనలు అమలు కావడం లేదన్నారు. మాస్టర్‌మైండ్ పాఠశాలకు ప్రిన్సిపాల్ లే రని, ఇన్‌చార్జి పేరుతో అర్హతలేని వ్యక్తిని పెట్టి నడిపిస్తున్నారన్నారు. విద్యార్హతలు లేని టీచర్లతో విద్యాబోధన సాగిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, కల్యాణ్, పరశురాం, రాంచంద్, రాజు, శివ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కల్వకుర్తి : బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వెంకటేశ్

కల్వకుర్తి/వెల్దండ, జూలై 3 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూన స్కైలాబ్ కుటుంబాన్ని బుధవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. స్కైలాబ్ తల్లి ఇటీవల కన్నుమూసింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్ బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, రమేశ్, నిరంజన్, ప్రసాద్, శ్రీను, చంద్రశేఖర్, శ్రీనివాసులు, బుచ్చిబాబు ఉన్నారు. అదేవిధంగా వెల్దండ మండలం పోచమ్మగడ్డతండా గ్రామపంచాయతీకి చెందిన బిచ్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వరలక్ష్మి, నాయకుడు పంతులనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు కోసం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట నాయకులు లక్ష్మివెంకట్, రామ్‌నాయక్, రేఖ, లక్ష్మణ్, జైపాల్‌యాదవ్, రతన్‌నాయక్, శ్రీనివాస్ ఉన్నారు.

మృతుల కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 3 : వనపట్ల గ్రామంలో ఇటీవల ఇల్లు కూలి మృతి చెందిన వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, డబుల్‌బెడ్రూం ఇల్లు కేటాయించాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వనపట్లలో కూలిపోయిన వారి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వనపట్లలో ఇల్లు కూలి ఒకే కుటుంబంలో నలుగురు వ్యక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి కల్యాణ్, నాయకులు వెంకటేశ్, నాగేశ్, రామకృష్ణ ఉన్నారు.

విద్యానగర్‌లో చోరీ

కల్వకుర్తిరూరల్, జూలై 3 : కల్వకుర్తి పట్టణం విద్యానగర్‌లోని వెంకటేశ్వర్‌రావు ఇంట్లో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి కథనం మేరకు కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ చెందిన రిటైర్డు టీచర్ వెంకటేశ్వర్‌రావు మూడు రోజుల కిందట ఇంటికి తాళం వేసి మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. గమనించిన గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న మూడున్నర తులాల బంగారం, కిలో వెండి, లక్షన్నర నగదును దోచుకొని వెళ్లారు. మంగళవారం గమనించిన స్థానికులు వారికి సమాచారం ఇవ్వడంతో బుధవారం కల్వకుర్తికి చేరుకున్న వెంకటేశ్వర్‌రావు ఇంట్లో దొంగతనం జరిగిందని గమనించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.